# పెన్నార్ ఇండస్ట్రీస్‌లో పెబ్స్, పీఈఎల్ విలీనం

■ ఆమోదం తెలిపిన ఎన్‌సీఎల్‌టీ

**హైదరాబాద్, మే 13:** రాష్ట్రానికి చెందిన ప్రముఖ మౌలిక సదుపాయాల సంస్థ పెన్నార్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థలైన పెన్నార్ ఇంజినీరింగ్ బిల్డింగ్ సిస్టమ్స్ లిమిటెడ్(పెబ్స్ పెన్నార్), పెన్నార్ ఎన్విరో లిమిటెడ్(పీఈఎల్)లను విలీనం చేసుకున్నది. ఇందుకుగాను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్(ఎన్‌సీఎల్‌టీ) అనుమతినిచ్చినట్లు కంపెనీ ఒక ప్రకటనలలో వెల్లడించింది. దీంతో పెబ్స్ పెన్నార్ 23 షేర్లకు గాను పెన్నార్ ఇండస్ట్రీస్ 13 షేర్లు లభించనుండగా, ఎన్విరో వాటాదారులకు ఒక్కో షేరుకు మరో షేరు లభించనున్నది. ఈ సందర్భంగా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కేఎం సునీల్ మాట్లాడుతూ.. నిర్మాణాత్మక మార్పులు తీసుకురావడంలో భాగంగా ఈ విలీనం చేస్తున్నట్లు, దీంతో ఖర్చులు తగ్గడంతోపాటు నిధుల వినిమయం మరింత సులభతరం కానున్నదన్నారు. తద్వారా వాటాదారులకు కూడా ఆర్థిక ప్రయోజనాలు కలుగనున్నాయన్నారు.